www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 22 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య



విద్యుత్ వెలుగుల్లో ఒంటిమిట్ట రామాలయం

రారండోయ్.. వేడుక చూద్దాం

- నేడు ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం
- రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం
- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్న టిటిడి

8లో

రాములోరి కల్యాణానికి ముస్తాబైన వేదిక

2లో నీటి పథకాల పరిరక్షణ గాలికి..

6లో ఆర్‌టిసితో బేజారు - కాలంచెల్లిన బస్సులతో ఇక్కట్లు

8లో కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల్లో పటిష్ట ఏర్పాట్లు - అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజలను మభ్యపెట్టేందుకు బిజెపి కుట్ర

మేనిఫెస్టో విడుదలలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు

ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్న ఓబులేసు, నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశంలో మతోన్మాద బిజెపి ప్రజలను మళ్లీ మభ్య పెట్టేందుకు మేనిఫెస్టో విడుదల చేసిందన్నారు. అందులో ఎక్కడ రైతులకు, యువ కులకు, నిరుద్యోగ యువకులకు ఉప యోగపడేలా లేదన్నారు. కానీ నరేంద్ర మోడీ మాత్రం ఈ మేనిఫెస్టో భావి తరాలకు ఉపయోగపడేలా తయారు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని, దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి వివిధ రంగాలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అవగాహన చేసుకుని ఉద్యమాలు చేసే వారందరితో చర్చించి ఈ ఎన్నికల మేనిఫెస్టోను తయారు చేశామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు తెలిపారు. ఆదివారం కడప వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కమలాపురం నియోజ కవర్గానికి సిపిఐ అభ్యర్థిగా గాలి చంద్రకు ఓటు వేయాలని

2లో

భూమి కోసం పోరాటం చేయాల్సిందే

మహాసభలో మాట్లాడుతున్న శివకుమార్

హాజరైన ప్రజలు, ఉపాధి కూలీలు

ప్రజాశక్తి-అట్లూరు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా కోట్లాదిమంది పేదలకు నేటికీ జానెడు భూమి లేదని ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప పేదల వారి బతుకులు మారడం లేదని, భూమి కోసం పోరాటం చేయాల్సిన అవసరమెంతైనా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

2లో

భూమి కోసం ..

(మొదటిపేజీ తరువాయి) వి. అన్వేష్, జి. శివకుమార్, ఉపాధ్యక్షులు వెంకటేష్ అన్నారు. ఆదివారం రమణయ్య అధ్యక్షతన వ్యవసాయ కార్మిక సంఘం మండల 3వ మహాసభలు అట్లూరు క్రాస్ రోడ్డులో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి యత్నిస్తున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఉపాధి పనులు నిధులు తగ్గించిందని వాపోయారు. సమ్మర్ అలవెన్స్, మజ్జిగ, మంచినీరు, గడ్డపార, ఆటో ఛార్జీలు చాలా వరకూ తగ్గించిందన్నారు. రూ.30 కూలి పెంచి రూ.80 కోత విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరి సమ్మర్ అలవెన్స్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు, ప్రతి ఏడాదీ వర్షాలు తగ్గుతున్నాయని వ్యవసాయ రంగంలో యంత్రాలు పెరిగాయని అందువల్ల పనులు తగ్గుతున్నాయన్నారు. ఉపాధి పనులు 200 రోజులకు పెంచి ప్రతి కూలీకి రూ. 600 కూలి ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం, వ్యవసాభూమిలేని పేదలు కోట్లలో ఉన్నారని, వారి భూమి అందని ద్రాక్షలగానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. అసైన్‌మెంట్ కమిటీలు అలంకార ప్రాయంగా ఉన్నాయని తెలిపారు. 17సంవత్సరాలుగా అసైన్డ్ మెంట్ కమిటీ నిర్వహించి పేదలకు భూములు పెంచలేదని వారు వాపోయారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు, లేక భూములు లేక యువకులు పట్టణాలకు, ఇతర దేశాలకు వలస వెళ్లిపోతున్నారని తెలిపారు. పీజీ, బిటెక్, ఎంటెక్ లాంటి ఉన్నత చదువులు చదివి సరైన ఉపాది అవకాశాలు లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం భూమిలేని వారికి స్థలాలు ఇవ్వాలని, ఉపాధి చట్టానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, పుల్లయ్య, దుర్గమ్మ, నాగేంద్ర, షరీఫ్, రామ్మోహన్, అరవింద్, చంద్ర, లత, గుర్రమ్మ, మరియమ్మ స్వప్న, శ్రీను, మాధవి, అశోక్, సుభద్ర పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టేందుకు ..

(మొదటిపేజీ తరువాయి)ప్రజలను కోరారు. రైతులకు సంబంధించిన స్వామినాథ సిఫార్సును అమలు చేస్తామని ఎక్కడ చెప్పలేదు అన్నారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తామని ఎక్కడ చెప్పలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టే విధంగా ఉన్నాయని అన్నారు. ధరలు అరికడతామని కూడా చెప్పలేదన్నారు. అయోధ్య రామున్ని రాజకీయంగా వాడుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసమే బిజెపితో కలుస్తున్నామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చెబుతున్నారని అయితే గతంలో బిజెపి రాష్ట్ర రాజధాని నిర్మాణం, ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం, వెనుకబడిన రాయలసీమకు ఇవ్వవలసిన ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని, ఇవన్నీ తెలిసి కూడా మళ్లీ బిజెపితో జతకట్టడం వారి స్వార్ధ రాజకీయాల కోసమేనని తెలిపారు. దేశంలో బిజెపికి బలం లేకపోయినా ఏదో ఒక విధంగా పార్టీల మధ్య చిచ్చు పెట్టి తన ప్రభుత్వాన్ని స్థాపిస్తుందని చెప్పారు. ఇండియా వేదిక అధికారంలోకి వస్తే మేనిఫెస్టోను అమలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ అభ్యర్థి గాలి చంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట శివ, బాదుల్లా, వేణుగోపాల్, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, జిల్లా సమితి సభ్యులు మనోహర్ రెడ్డి, వెంకట్రావు పాల్గొన్నారు.

సరదా.. సరదాగా ఈతలో ప్రజలు

ప్రజాశక్తి-సింహాద్రిపురం

భానుడు భగభగకు తట్టుకోలేక ప్రజలు ఈతకు వెళుతున్నారు. వేసవి సెలవులు కావడంతో విద్యార్థుల సెలవులు కారణంగా పిల్లలకు ఈత నేర్పేందుకు ఉపక్రమించారు. గతంలో బావుల వద్దకు వెళ్లి ఈత నేర్పించేవారు. అయితే ప్రస్తుతం బావులు కనుమరుగు కావడంతో మట్టి తవ్విన గుంతలలో చిన్నారులకు ఈత నేర్పిస్తున్నారు. దీంతోపాటు ఎండ నుంచి కాసేపు ఉపశమనం పొందడానికి ఈత కొలను ఈత ఆడుతున్నారు. దీంతో ఆదివారం గురజాల సమీపంలో నీరు ఉన్న ఉన్న గుంతలో(సంపు) ఈత ఆడుతున్నారు.

నీటి పథకాల పరిరక్షణ గాలికి..

నెలల తరబడి నీటి ట్యాంకులను శుభ్రం చేయని వైనం
ట్యాంకుల చుట్టూ పిచ్చిమొక్కలు.. అపరిశుభ్రత
పట్టని అధికారులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో పలు గ్రామాలలో మంచినీటి పథకాలను గాలికి వదిలేశారు. నెలలో ఒకసారి కూడా వాటిని శుభ్రం చేయడం లేదు. గతంలో పంచాయతీల ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి మంచినీటి పథకాలను శుభ్రం చేసేవారు. ప్రస్తుతం నెలల తరబడి వాటిని పట్టించుకునే నాథుడు కరువయ్యారు. మంచినీటి పథకాలకు తీగజాతి వ్యర్థ మొక్కలు అల్లుకుపోతున్నాయి. అంజిరెడ్డి పథకాల ద్వారా సరఫరా అయ్యే నీటిలో కూడా వ్యర్థ పదార్థాలు అధికంగా వస్తున్నాయి. వీరభద్రపురం వద్ద మంచినీటి పథకానికి చుట్టూ మొక్కలు ఏపుగా పెరిగి పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. చండ్లూరు వద్ద ఉన్న మంచినీటి పథకం కూడా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి అసౌకర్యంగా ఉన్నది. డైరెక్ట్ పంపిన ద్వారా జరిగే గ్రామాలలో సమస్య లేదు కానీ మంచినీటి పథకాల అందుబాటులో ఉన్న గ్రామాల్లో నీరు పరిశుభ్రంగా లేదని ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో ప్రభుత్వం మంచినీటి పథకాలను తరచూ శుభ్రం చేయించేవారు. సర్పంచులకు నిధులు సరిగా మంజూరు కాకపోవడంతో మంచినీటి పథకాలను పూర్తిగా గాలికి వదిలేశారు. ఇప్పటికైనా అన్ని గ్రామాలలో మంచినీటి పథకాలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్‌తో నీటిని శుభ్రం చేయిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది మంచినీటి పథకాలకు చుట్టూ శుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

పిచ్చిమొక్కలు, తీగలతో అధ్వానంగా ఉన్న తాగునీటి పథకం

రాష్ట్రం బాగుపడాలంటే కూటమికి విజయం చేకూర్చాలి

కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాధవికి మద్దతు తెలుపుతున్న దేవర శ్రీకృష్ణ

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రం అన్ని విధాలా బాగుపడాలంటే, కూటమి అభ్యర్థులకు ప్రజలు ఎన్నికల్లో ఓట్లేసి విజయం చేకూర్చాలని లోక్‌సత్తా పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం లోక్‌సత్తా పార్టీ జయ ప్రకాష్ నారాయణ్ కూటమికి సంపూర్ణ మద్దతు తెలపడంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం, దేవర శ్రీకృష్ణ కూటమి కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మాధవిని ఆదివారం ద్వారకా నగర్‌లోని ఆమె నివాసంలో కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల అధికారంలో ఉమ్మడి కడప జిల్లా పంచాయతీల్లోని గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పంచాయితీల సర్పంచులను ఈ ప్రభుత్వం ఉత్సవ విగ్రహాల్లా మార్చిందని వాపోయారు. పంచాయతీలకు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు దారి మన్నించి ఈ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని నిర్వీర్యం చేసిందని చెప్పారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులు వేలకోట్లను దారి మళ్లించే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాల్లో తిప్పలు పడుతున్నారని, వారి బాధలు ఈ ప్రభుత్వానికి పట్టలేదని వాపోయారు. కడపలో తాగడానికి నీళ్లు మాత్రం లేవని, మద్యానికి మాత్రం కొదవ లేదని పేర్కొన్నారు. నాలుగు కూడళ్ళు, నాలుగు రోడ్లు ఏర్పాటుకు కోట్లు కుమ్మరించి, అభివృద్ధి జరిగిందని చెప్పడం కేవలం రాజకీయ లబ్ధి కోసమే అన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే, పరిశ్రమలు రావాలంటే, యువతకు ఉద్యోగాలు కావాలంటే, కడప వాసులకు నీటి సమస్య తీరాలంటే కూటమి అభ్యర్థులకు విజయం చేకూర్చాలన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి పాలనలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని టిడిపి మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ముత్తుకూరులో టిడిపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఒక సారి పులివెందుల ఎమ్మెల్యేగా బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డిని, ఎంపీగా భూపేష్ రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను కోరారు. వైసిపి పాలనలో ఎక్కడ చూసినా అవినీతి, బెదిరింపులు, అక్రమాలు తప్ప అభివృద్ధి లేదన్నారు. ప్రజల యోగ క్షేమాలు వైసిపి నాయకులకు, ప్రభుత్వానికి పట్టవని కాబట్టి టిడిపి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబును సిఎం చేయాలని కోరారు. జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే వృద్ధులకు రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6వేలు ఫించన్లు ఇస్తారన్నారు. అలాగే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్, వేమా కుమార్, జయచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, తెలంగాణ వలి, రెడ్డి కిషోర్, డక్కా రమేష్, జబిబుల్లా, అల్లాబకష్ మడక శ్రీనివాసులు, వీరబద్ర, ఆర్ వి రమేష్, ఈశ, వెంకటయ్య, గోగుల మల్లికార్జున, మారుతి, వెల్డింగ్ బాష, పీరా సాహెబ్, ఫయాజ్, రజనీకాంత్ రెడ్డి, బిజెపి నేతలు గాలి హరిప్రసాద్, సుష్మా, మునగాల చంద్ర, జనసేన నాయకులు పాల్గొన్నారు.



వైసిపి కరపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

చక్రాయపేటలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-చక్రాయపేట

మండలంలోని చక్రాయపేట పంచాయతీ నాగిరెడ్డిపల్లె, ఇసుక చింతల పల్లె, ఉప్పల వాండ్లపల్లె, నెరుసుపల్లె పంచాయతీలోని దేవర గుట్టపల్లి గ్రామాల్లో మండల ఇన్‌ఛార్జి వై.ఎస్. కొండారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లతో మాట్లాడుతూ ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదని, తిరిగి అవి యథావిధిగా కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డిని, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఓటర్లకు గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలన్నా వైసిపికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి శివప్రసాద్ రెడ్డి,వ ండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ ,సింగల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి,జెసి ఎస్ కన్వీనర్ లోమడ రామాంజుల రెడ్డి, సర్పంచ్ శ్రీధర్ రెడ్డి చెన్నారెడ్డి , చక్రాయపేట సర్పంచ్ అర్షద్‌బాషా, నెరుసుపల్లె సర్పంచ్ వెంకటసుబ్బయ్య , జనార్దన్‌రెడ్డి, గంగిరెడ్డి, సుబ్బిరెడ్డి, మధు, సర్పచ్ హరి శేఖర్ నాయుడు సతీష్ కుమార్ రెడ్డి కుమారుడు రోహన్ రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధురాలిని ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

రోడ్డుప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కలకడ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తిగ గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని స్థానిక ఇందిరమ్మ కాలనీ వద్ద కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో రాయచోటి వైపు నుండి కారు పీలేరు వైపు వెళ్తుతుండగా కలకడ నుంచి రాయచోటి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న షౌకత్‌అలీకి తలకు చేతులకు రక్తగాయాలైనట్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం 108 వాహనంలో మెరుగైన చికిత్స కోసం పీలేరు తరలించినట్లు తెలిపారు.

మృతి చెందిన కిషోర్

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

ప్రజాశక్తి-మదనపల్లి

సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మదనపల్లిలో కలకలం రేపింది. మదనపల్లి రూరల్ సిఐ శేఖర్, ఎస్ఐ వెంకటేష్‌ల కథనం మేరకు వివరాలు.. పట్టణ సమీపంలోని స్థానిక ఈశ్వరమ్మ కాలనీకి చెందిన తుపాకుల శ్రీరాములు ఒక్కగానొక్క కొడుకు తుపాకుల కిషోర్(28) బెంగళూరులోని టిసిఎస్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కంపెనీలో జీతం తగ్గించారని శుక్రవారం రాత్రి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. మనస్తాపంతో శనివారం రాత్రి ఫ్యాన్‌కు తోబుట్టువు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఆలస్యంగా గుర్తించేలోపే మృతి చెందాడని పేర్కొన్నారు. ఇదివరకే ప్రేమ వివాహం జరిగి విడిపోయినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గోశాల నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణ భువనగిరిపల్లె శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం పరిధిలో గోశాల నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందించారు. ఆలయ ధర్మకర్త కె.ఎన్. నరసింహకు ఆదివారం చెక్కు రూపంలో ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం ఎంతో పురాతనమైనది అన్నారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పతరువుగా ఈ ఆలయం ప్రసిద్ధిగాంచిందని పేర్కొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మాట్లాడుతూ విరాళం అందజేసిన రమణను, ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు.

విరాళాన్ని అందిస్తున్న రమణ

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం : 'ఆకేపాటి'

ప్రజాశక్తి-వీరబల్లి

రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని రాజంపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం డి.రాచపల్లిపంచాయతీ, వంగిమళ్ల పంచాయతీ, పెద్దివీడు పంచాయతీలో మాజీ ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభంజనం సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి యువ నాయకుడు మదన్ రెడ్డి, ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, వంగిమళ్ల మధుసూదన్‌రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ అమర్నాథ్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో అమర్‌నాథ్‌రెడ్డి

వడ్డెర సంక్షేమానికి వైసిపి అండగా ఉంటుంది

సమావేశానికి హాజరైన మహిళలు

మాట్లాడుతున్న చైర్మన్ వరప్రసాద్

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గం వడ్డెర సామాజిక వర్గీయుల ఆత్మీయ సమావేశాన్ని పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైసిపి మున్సిపాలిటీ ఇన్‌ఛార్జి వై.ఎస్.మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ కుటుంబీకులకు వడ్డెర సామాజిక వర్గీయులతో ఉన్న అనుబంధాన్ని స్నేహ బంధాన్ని గుర్తు చేశారు. వైఎస్ కుటుంబం వడ్డెర సామాజిక వర్గీయులు పెట్టిన కోట అని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లపు వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వడ్డెరలకు రూ. 4045 వేలకోట్ల రూపాయలను ప్రభుత్వ పథకాల ద్వారా అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు.వైసిపి యువజన విభాగం కార్యదర్శి దేరంగుల ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గీయులు సిఎం జగన్‌కు, అవినాష్‌ను గెలిపించాలని కోరారు. పులివెందుల జెసిఎస్ కన్వీనర్ చంద్రమౌళి మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గం పులివెందులలో మనమంతా కలిసి వైసిపిని గెలిపించుకుందామని కోరారు. వైసిపి బిసి విభాగ అధ్యక్షులు బత్తల వెంకటరమణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయానికి కృషి చేద్దామని అన్నారు. ఆమజీ డిఎస్‌పి వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర సామాజిక వర్గ ప్రజలు సిఎం జగన్ వెంటే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ , పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘంకార్యవర్గ సభ్యులు రామరాజు, వెంకటస్వామి, కొండయ్య, అమర్, మునీంద్ర, లోకేష్, సిద్ధగురుడు, వేంపల్లి, చక్రాయపేట, పులివెందుల, తొండూరు, లింగాల, సింహాద్రిపురం, వేముల, పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర సామాజిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కవి సమ్మేళనంలో సత్కారం అందుకున్న పీలేరు కవులు

ప్రజాశక్తి-పీలేరు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వి. కోటలో జరిగిన జాతీయ ఉగాది కవిసమ్మేళనంలో పీలేరుకు చెందిన కవులు జలకనూరి మురళీధర్‌రాజు, సరస్వతి శ్రీరాములురాజు సత్కారం అందుకున్నారు. శ్రీకళాభారతి ఫౌండేషన్, అమ్మాక్ష్ మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వి. కోటలో జాతీయ ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. క్రోధినామ సంవత్సరంలో కవులు కొత్తగా రచించిన ఉగాది కవితల పుస్తకాన్ని అతిథులచేత ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో మురళీధర్‌రాజు, శ్రీరామరాజు కొత్తగా క్రోధినామ సంవత్సర ఉగాదిపై రాసిన కవితలను వినిపించారు. ఈ సందర్భంగా చిత్తూరు జడ్‌పి చైర్మన్‌శ్రీనివాసులు, శ్రీ కళాభారతి ఫౌండేషన్ అధినేత రఘుపతి, అమ్మాక్ష్ చైర్మన్ డాక్టర్ దశరథరెడ్డి, మదనపల్లికి చెందిన మరో స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు రాంబాబు, ప్రముఖ కవులు నారాయణస్వామి, హరికృష్ణారెడ్డిల చేత కవులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువలతో సన్మానించారు.

సత్కారం అందుకుంటున్న మురళీధర్ రాజు, సరస్వతి శ్రీరామరాజు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాధవి

150 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కడపఅర్బన్

కడప నగరంలో ద్వారక నగర్‌లో మాధవి నివాసంలో వైసిపి నుంచి టిడిపి లోకి చేరికలు కొనసాగాయి. నగరంలోని 2వ డివిజన్ లోని తిలక్‌నగర్, బెస్త కాలనీ సంబంధించిన పొట్లదుర్తి వెంకట రమణ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన నరసయ్య, హరీష్, అంజలి, లలితలకు మాధవిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, లోమాద మోహన్, పాత కడప కృష్ణారెడ్డి, అవుల వెంకటేష్, భాస్కర్, ెండ్యయ్య, రామకృష్ణ, సుబ్బయ్య పాల్గొన్నారు.

అర్హత పరీక్ష రాస్తున్న విద్యార్థులు

అర్హత పరీక్షకు 104 మంది హాజరు

ప్రజాశక్తి-కలకడ

ఆదర్శ పాఠశాల అర్హత పరీక్షలకు 104 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ మలంగ్‌షావలి తెలిపారు. మండల కేంద్రమైన ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి అర్హత పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ పరీక్షలకు 110 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 6 మంది గైర్హాజర్ కాగా 104 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.

తంబళ్లపల్లి : స్థానిక మోడల్ స్కూల్ లో 2024-2025 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో చేరే విద్యార్థులకు ఆదివారం ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. చీఫ్ ఎగ్జామ్ హేమంత్ కుమార్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ నాగసుబ్బా రాయుడు ఆధ్వర్యంలో జరిగాయి.138 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 107 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.31 మంది గైర్హజరైనట్లు చీఫ్ తెలిపారు.

ప్రచారం చేస్తున్న మనోహర్‌రెడ్డి

సంక్షేమ సారథులను గెలిపించండి

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

సంక్షేమ సారథులను గెలిపించాలని పులివెందుల వైసిపి మున్సిపల్ ఇన్‌ఛార్జి వై.ఎస్.మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని భాకరాపురంలో ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జరగబోయే అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో వైసిపికి అండగా నిలిచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని , కడప ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమము మళ్లీ కొనసాగాలంటే సంక్షేమ సారథి జగన్మోహన్‌రెడ్డికి, ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో పురపాలక చైర్మన్ వల్లెపు వరప్రసాద్, డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జెసిఎస్ ఇన్‌ఛార్జి, కౌన్సిలర్లు కిషోర్, వెంకట రమణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి-కొండాపురం

మండల కేంద్రమైన కొండాపురంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. వైసిపి అమలు చేసిన ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి, రెండో సారి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరోసారి వైసిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో రామాంజులరెడ్డి, కొండు బ్రదర్స్, అల్లం సత్య కాదర్‌గపూర్, చాంద్‌సాయి, ప్రకాష్ బాబుల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవరత్నాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు

రాతిగుంటపల్లెలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని రాతిగుంటపల్లి ఆదివారం గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఎన్‌డిఎ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డిని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎక్కడ ఓడిపోతామనే భయంతో ప్రజలను మభ్య పెడుతూ, వారిలో సానుభూతి పొందడానికి రకరకాల నక్క జితులు వేస్తున్న వైసిపిని ఇంటికి పంపడానికి ప్రజలంతా ఏకమయ్యారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అభివృద్ధి కోసం మరల వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అలివేలు, నాయకులు వసంతనాయుడు, ఆనంద నాయుడు, చిన్న నాయుడు, పివి.నాయుడు, రెడ్డప్పనాయుడు, దామోదర్‌నాయుడు, ప్రసాద్ నాయుడు, జనార్ధన నాయుడు, మాజీ ఎంపిటిసి శేఖర, జయ, మదన, మని, రెడ్డి ప్రసాద్, ఇందలసురేష్ ,కేశవులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి శ్రీకాంత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిచారు. పార్టీలో చేరిన వారిలో సైకం రమేష్‌రెడ్డి, ఒదివేటి సుదర్శన్‌రెడ్డి, భూషణ రెడ్డి, గంగిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, గంగయ్య, సాయి, అశ్వత్తామ, ప్రసాద్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో తగిన గుర్తింపు, విలువ ఇస్తామని తెలిపారు. జగన్ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని చూసి వైసిపిలో చేరామని, నూతనంగా పార్టీలో చేరిన వారు తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి , జడ్‌పిటిసి వెంకటేశ్వరెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, దివాన్, ఎంపిటిసిలు విశ్వనాథ నాయుడు, రామ్మోహన్ నాయుడు,గంగిరెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

కొండాపురం : టిడిపి పార్టీ నుంచి కడప ఎంపీ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న భూపేష్‌రెడ్డి గెలవాలని కోడికాండ్లపల్లె గ్రామంలోని యేసు కరుణాలయంలోని విభిన్న ప్రతిభావంతులకు రూ.12వేలు విలువచేసే నిత్యావసర సరుకులు టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి గోరిశెట్టిబాబు పంపిణీ చేశారు. ఆదివారం టిడిపి అధినేత చంద్రబాబు చేతుల మీదుగా అమరావతిలో కడపఎంపీ అభ్యర్థిగా భూపేష్ బి.ఫారం అందుకున్న సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారు. ఎంపీ అభ్యర్థిగా భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదినారాయణరెడ్డి అత్యధిక మెజారి టీతో గెలవాలని ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శివ, ముని, ఆంజనేయులు, బాలిరెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న గోరిశెట్టిబాబు

జగన్ గెలుపు అభివృద్ధికి మలుపు :'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఎన్నికల ప్రచారంలో మహిళను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరల వైసిపి ప్రభుత్వం వస్తేనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో వైసిపి నాయకులు, కార్యకర్తలలో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలోని ఎగువ కంచరపల్లె, దిగువ కంచరపల్లె, కాలనీ, పాల వాండ్లపల్లె, కొండక్రింద పల్లె,తాట మల్లపల్లె, వడ్డపల్లె,తిమ్మగింజల పల్లె,రెడ్డివారిపల్లె, దళితవాడ, చెంచురెడ్డి గారి పల్లెలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి వారి జీవితాలలో వెలుగును నింపిందని అన్నారు. జగనన్న పరిపాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చిందని, పేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలాలను మహిళల పేరుతో ఇచ్చిందన్నారు. ప్రతి అక్కా, చెల్లెమ్మలకు అనేక రకాలుగా చేయూత నందిస్తూ వారిని ఆదుకున్నారని గుర్తు చేశారు. విద్యా, వైద్య, ఆరోగ్య రంగాలలో సరికొత్త ఒరవడిని సృష్టించార ని తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుందని పేర్కొన్నారు. మరల అధికారంలోకి వస్తే నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి పి.వి. మిథున్ రెడ్డి ని అత్యధిక మెజారి టీతో గెలిపించా లని కోరారు. కార్యక్ర మంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జడ్‌పి టిసి వెంకటేశ్వర రెడ్డి, మండల బిసి నాయకుడు రమేష్, సర్పంచ్ దివాన్, ఎంపిటిసిలు విశ్వనాథనాయుడు, రామ్మోహన్ నాయుడు, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, గంగిరెడ్డి, రమేష్‌రెడ్డి, సైకం రమేష్‌రెడ్డి, ఒదివేటి సుదర్శన్‌రెడ్డి, రెడ్డిరామిరెడ్డి, గంగిరెడ్డి, గంగయ్య, రెడ్డెప్ప, శ్రీనివాసులురెడ్డి, పాపయ్య, మనోహర్ నాయుడు, గంగయ్య నాయుడుపెద్ది నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, నాగార్జున, నాగార్జున రెడ్డి, ఆనంద రెడ్డి, సాయి, మనోహర్, ఆశ్వద్దామ పాల్గొన్నారు.

కూటమి కుతంత్రాలను తిప్పికొట్టండి

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పిలుపు

ఎన్నికల ప్రచారంలో పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రజలకు మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేక, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఒంటరిగా ఎదుర్కోలేక పెత్తందారులు కూటమిగా వస్తున్నారని,ఓటుతో కూటమి కుతంత్రాలను తిప్పికొట్టాలని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.ఆదివారం మండలం లోని బి.కొత్తకోట నగర పంచాయలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. గడపగడపకు తిరుగుతూ సిఎం జగన్ చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందామని ప్రజలను కోరారు. త్వరితగతిన ప్రజా సమస్యలను పరిష్కరిం చడానికి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాకుండా అన్ని రకాల సేవలు సులభంగా పొందగలుతున్నామని అన్నారు. సంక్షేమ పథ కాలను కులమత రాజకీయాలకు అతీతంగా వర్తింపజేసిన ఏకైక పార్టీ వైసిపి మాత్రమేని అన్నారు. ఇక తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు గతంలో జరిగిన అభివృద్ధికి, ఈ ఐదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని గమనించాలన్నారు. త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా, ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపా ధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, టౌన్ కన్వీనర్ చిన్నికృష్ణ, మాజీ ఉప సర్పంచ్ మాలిక్, బి.కొత్తకోట మండలం జేసిఎస్ మండల కన్వీనర్ నేరెళ్ళ రెడ్డి, హరి, ప్రభుత్వ ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కంచి కల్యాణ్ కుమార్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాంరెడ్డి, సచివాలయ కన్వీనర్ శెట్టిపల్లి రమేష్ రెడ్డి, ఎస్-ఎస్ ఫయాజ్, నక్క సంతోష్,జేఎన్ పి శ్రీనివాసులు, తుమ్మ గింజల జనార్ధన్, మలకలచెరువు ఆర్‌బికె చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, నరసింహనాయుడు, సద్దాం, అభిలాష్ రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కవితమ్మ

భర్త గెలుపు కోసం భార్య ప్రచారం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లె వైసిపి అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి కవితమ్మ ఆది వారం తంబళ్లపల్లెలో ముమ్మర ప్రచారం చేశారు. శ్రీనివాస కాలనీలో గడపగడపకు వెళ్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి మరో మారు వైసిపి గెలిపించాలని కోరారు. సంక్షేమ పాలన చూసి వైసిపిని ఆదరించాలని కోరారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే ద్వారకానాథ్‌రెడ్డిలకు మరొకసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన నృత్యాలు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

స్థానిక పులివెందుల వైయస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. మాస్టర్ కిషోర్, కిషోర్ డ్యాన్స్ అకాడమీ, కడప వారి శిష్య బృందంచే జానపద, వెస్టన్ నృత్య ప్రదర్శనలు ప్రేక్ష కులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో పరిపాలనా అధికారి సుధాకర్, డాన్స్ మాస్టర్ కిషోర్ పాల్గొన్నారు.

నృత్యాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

కడప శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు

చికిత్స పొందుతున్న ఎఎస్ఐ సుబ్రహ్మణ్యం

వడదెబ్బతో ఎఎస్ఐకు గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లి

తంబళ్లపల్లికి ఎన్నికల విధులకు వెళుతున్న ఎఎస్ఐ సుబ్రహ్మణ్యంకు ఆదివారం వడదెబ్బ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. ఎన్నికల విధులకు తంబళ్లపల్లికి వెళుతున్న మదనపల్లి ట్రాఫిక్ ఏఎస్ఐ కురబలకోట మండలం, ముదివేడు క్రాస్ వద్దకు వెళ్ళగానే వడదెబ్బ తగలడంతో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. అదే సమయంలో మదనపల్లికి వస్తున్న లోకేష్ అనే యువకుడు తన కారులో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స లు పొందుతున్నాడు.

మాట్లాడుతున్న విజయ్‌కుమార్‌గౌడ్

జడ్‌పిటిసి తీరు మార్చుకోవాలి

ప్రజాశక్తి-రామసముద్రం

రామసముద్రం వైసిపి జడ్‌పిటిసి సిహెచ్.రామచంద్రారెడ్డి తీరు మార్చుకోవాలని రామసముద్రం మండల టిడిపి అధ్యక్షుడు గౌనివారి విజయకుమార్‌గౌడ్ హెచ్చరించారు. ఆదివారం మదనపల్లి నియోజకవర్గం ఎన్‌డిఎ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషాపై రామచంద్రారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. తమ మండలానికి రెండు పర్యాయాలు జడ్‌పిటిసిగా గెలిచావని అలాంటి వ్యక్తి నిండు సభలో తమ నాయకుని దూషించడం తగదని అన్నారు. గతంలో ఎన్నికలు సక్రమంగా జరిగి ఉంటే మాజీ జడ్‌పిటిసివి అయ్యేవారని అన్నారు. ఎన్నికలలో వ్యక్తిగత దూషణలు వీడి గౌరవప్రదంగా వ్యవహరించాలని సూచిం చారు. ప్రజలు ఇప్పటికే వైసిపిని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తమ కార్యకర్తలు సహనాన్ని పరీక్షించవద్దని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శివ శంకర, మాజీ మండల అధ్యక్షులు కొండూరు నారాయణ రెడ్డి, కృష్ణం రాజు, ప్రదీప్ రెడ్డి, వేణుగోపాల్ , రాజేష్ స్వామి, సికిందర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బండిసుమంత్‌కుమార్

యూత్ కాంగ్రెస్‌ను కలుపుకొని పోవాలి

ప్రజాశక్తి - కడప

కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నెముక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిలగుర్తించాలని కడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుమంత్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడప జిల్లా వాసి పిసిసి అధ్యక్షులు జిల్లాలో కొంతమంది నాయకుల చెప్పుడు మాటలు విని కడప జిల్లా యూత్ కాంగ్రెస్‌ను కలుపుకోకుండా కార్యక్ర మాలు నిర్వహించడం సబబు కాదని తెలిపారు. ఈనెల 20 న నామినేషన్ దాఖలు చేయడం, అభ్యర్థులని ప్రకటించడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. క్యాడర్‌ను కలుపు కోకుండా పార్టీని, పార్టీ సిద్ధాంతాలను నమ్ము కున్న కార్యకర్తలని పక్కన పెట్టడం సరికా దన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొ ందాలంటే, నిజాయితీగా ఎన్నికలకు వెళ్లాల ంటే ఓట్ బ్యాంకు ఎంచుకోవాలని, వెంటనే యూత్ కాంగ్రెస్‌ను కలుపుకోవాలని సూచించారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీ నిర్మాణం

గుంతలు తీశారు..
పూడ్చడం మరిచారు
ఇబ్బందుల్లో వ్యాపారులు, ప్రజలు

షోరూం ముందు నిల్వ ఉన్న డ్రెయినేజీ నీరు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణలో భాగంగా చేపడుతున్న డ్రెయినేజీ కాలువ నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. దీనివల్ల ప్రధాన రహదారుల్లో వ్యాపారం చేసుకునే వారు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో ఉన్న బజాజ్ షోరూం వద్ద దాదాపు మూడు నెలల కిందట డ్రెయినేజీ కాలువ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు గుంతలు తీశారు. గుంతలు తీసిన చోట పనులు చేయకుండా వదిలేశారు. డ్రెయినేజీ కాలువ నిర్మాణం చేపట్టక పోవడంతో కస్టమర్లు షోరూంలోకి రావడానికి ఇబ్బందిగా మారింది. గుంతలు తీసి డ్రెయినేజీ నిర్మాణం చేపట్ట కపోవడంతో వాహనాల అమ్మకాలు పూర్తిగా నిలిచిపోయాయని షోరూం యాజమాన్యం వాపోతున్నారు. అలాగే షోరూంలో పని చేసే చేతి వృత్తిదారులకు కూడా పనులు లేక ఖాళీగా ఉంటుడడంతో వారి కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని చేతి వృత్తిదారులు అంటున్నారు. గుంతలను సుమారు ఏడు అడుగుల లోతు తీయడంతో ప్రమాదవశాత్తు ఎవైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు, వ్యాపారులు అంటున్నారు. ఇష్టారాజ్యంగా డ్రెయినేజీ నిర్మాణం పనులు చేపట్టడంతో ప్రతి ఒక్కరికీ చాలా ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. గుంతలు తీసిన చోట పనులు పూర్తి చేస్తే అటు వ్యాపారులకు, ఇటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, కానీ కాంట్రాక్టరు చేసే పనులతో అందరూ నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ సరిగా లేక పోవడంతోనే ప్రజలకు ఇబ్బ ందులు కలిగేలా పనులు జరుగుతున్నట్లు పలువురు అంటు న్నారు. డ్రెయినేజీ కాలువల కోసం గుంతలు తీసిన చోట క్రమ పద్ధతిలో పనులు చేసి వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చేసే బాధ్యత అధికారులు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ముమ్మరంగా ప్రచారాలు

రోడ్‌షోలో మాట్లాడుతున్న సునీత

చక్రాయపేటలో కాంగ్రెస్ నాయకుల రోడ్‌షో

చక్రాయపేట : పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తులసిరెడ్డి, వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి, ఆదివారం చక్రాయపేట మండలంలో రోడ్డు షో చేపట్టారు. ముందుగా గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అద్దాలమర్రి, కుమార్ కాల్వ, ఎర్రబొమ్మనపల్లె, కె.రాజు పల్లె గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వైఎస్ వివేకానంద రెడ్డి ఆత్మ చేకూరుతుందన్నారు .ప్రజలు కాంగ్రెస్ నాయకులకు బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి షర్మిలారెడ్డిని పులివెందుల కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి ధ్రువ కుమార్ రెడ్డిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 2 లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేస్తుందని, మహాలక్ష్మీ పథకం కింద ప్రతి పేద మహిళల ఖాతాలో రూ. 8333 వేలు, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తుందని, రూ. 5 లక్షలతో పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తుందని చెప్పారు. వృద్ధులకు, వితంతువులకు రూ. 4 వేలు వికలాంగులకు రూ. 6 వేలు అందజేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో ప్రతి కుటుంబానికీ సంక్షేమం

వేంపల్లె : వైసిపి పాలనలో ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వైసిపి నాయకులు సతీష్ కుమార్ రెడ్డి, వైఎస్ యువరాజ్‌రెడ్డి, జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కుప్పాలపల్లె, తాళ్ళపల్లె, ముసల్ రెడ్డిగారిపల్లె గ్రామాల్లో వారు ఇంటింటికి వెళ్లి వైసిపికి చెందిన ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లపాటు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందినట్లు చెప్పారు. ఇచ్చిన హామీలను సిఎం జగన్ రెడ్డి అమలు చేసినట్లు చెప్పారు. మే 13న నిర్వహించే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో జగనన్న, ఎంపి అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పేదల పట్ల జగనన్న చూపిన ప్రేమకు ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు బటన్ నొక్కాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సతీష్ రెడ్డి తనయుడు తుషార్ నాగిరెడ్డి, కుప్పాలపల్లె, తాళ్లపల్లె సర్పంచులు లక్ష్మిదేవి, విజయకుమారి, వైసిపి నేతలు సోమేశ్వరరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, తారకేశ్వర రెడ్డి, జనార్దన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ రెడ్డి, నాగమునిరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బిసి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వడ్డరపు గంగాధర్ యాదవ్, ఎంపిటిసి శ్రీనివాసులు, వైసిపి యూత్ అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, హసన్, యూసుఫ్, బలిజ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళాయప్ప, రాజ్ కుమార్, నిసార్ బాషా, మణిగోపాల్ రెడ్డి, ముత్యాల ఆంజనేయులు, కటిక నాగేంద్ర, కటిక చంద్రశేఖర్, భారతి, చాను, మహేష్, శ్రీకాంత్ రెడ్డి, హబీబ్, మురికాటి రెడ్డయ్య, ఖదీర్, బిఎస్ ప్యెజావలి, మాజీ సర్పంచ్ నాగ సుబ్బారెడ్డి, రామగంగిరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డిలతో, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

-కడప వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప

ప్రజల ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎన్నికల ప్రచారంలో కడప వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాషా కడప నియోజకవర్గం ప్రజలను కోరారు. ఆదివారం 21వ డివిజన్ కార్పొరేటర్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని ఎర్రముక్కపల్లిలోని చౌడమ్మ గుడి వద్ద నుంచి ప్రారంభించారు. అక్కడ నుంచి గడపగడపకు వెళ్లి జగనన్న చేసిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో మనం వేసే ఓటు ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని, భరోసా కల్పించేలా ఉండాలి అని అన్నారు. అలాంటి భరోసా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే ప్రజలకు కలిగింది అని చెప్పారు. జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగేందుకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కడప నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న ఎస్.బి.అంజాద్ బాషా, కడప ఎంపీ వైయస్.అవినాష్ రెడ్డి ఫ్యాన్ గుర్తు పైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో నాయకులు, డిప్యూటీ మేయర్లు ,కార్పొరేటర్లు, రాష్ట్ర చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా, నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రాజన్న రాజ్యం కోసం దీవించండి

- కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్‌ఖాన్

ప్రజాశక్తి - కడప

రాజన్న రాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీని, పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి, దీవించాలని కాంగ్రెస్ పార్టీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్‌ఖాన్ ప్రజలను కోరారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కడప నియోజకవర్గంలోని 32, 33వ డివిజన్లలో అఫ్జల్‌ఖాన్ పార్టీ నాయకులు, యువతతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మనం వేసే ఓటు ఒక నమ్మకాన్ని, ఇచ్చిన మాటను తప్పని నాయకుడిని గెలిపించాలని పేర్కొన్నారు. కడప నియోజకవర్గంలో జరిగే ఎన్నికలు ఒక వైపు దోపిడీ, భూ రాక్షసులు అయితే,మరో వైపు నిజాయితీగల నాయకుల మధ్య జరిగే ఎన్నికలు అని చెప్పారు. మేలో జరిగే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా షర్మిలను , ఎమ్మెల్యే అభ్యర్థిగా అఫ్జల్ ఖాన్ అయిన తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రచారం చేస్తున్న అఫ్జల్‌ఖాన్

శ్రీనెమళ్లదిన్నెహుస్సేన్‌స్వామి దర్గా

రేపటి నుంచి నెమలిదిన్నె హుస్సేన్‌వల్లి స్వామి ఉరుసు

ప్రజాశక్తి - దువ్వూరు

మండల పరిధిలోని చింతకుంట పంచాయతీ కడప-కర్నూలు జాతీయ రహదారిలో మిర్జాఖాన్ పల్లె, సంగటి తిమ్మాయపల్లె మధ్య వెలసిన శ్రీ నెమళ్ల దిన్నెహుస్సేన్ స్వామి ఉరుసు ఈనెల 23,24 తేదీలలో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ 23న సంగటి తిమ్మాయపల్లె నుంచి గంధం ఊరేగింపుగా తీసుకొస్తారన్నారు. ఇందులో భాగంగా బుక్కాయ పల్లె గ్రామానికి చెందిన గంగమ్మ తల్లి మహిళా కోలాటం బృందం కోలాటం ఉంటుందని చెప్పారు. 24న రాత్రి మిర్జాఖాన్ పల్లె గ్రామానికి చెందిన వారు జెండాను ఊరేగింపుగా స్వామివారి సన్నిధికి తీసుకొస్తారన్నారు. మధ్యాహ్నం నుంచి ఒంగోలు జాతి వృషభ రాజులకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిగా రూ. 40116, రెండో బహుమతి రూ. 30116, మూడవ బహుమతి రూ. 20116, నాలుగో బహుమతి రూ. 10116, ఐదవ బహుమతి రూ. 5116 ఇవ్వనున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళ, బుధవారం రెండు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు పాల్గొని ఉరుసును విజయవంతం చేయాలని తెలిపారు.

నేడు ఆర్య వైశ్య ప్రతినిధుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక ఆంజనేయకొట్టాలు రోడ్డులోని జివి ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు ఆర్యవైశ్య ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని మండల పరిషత్ అధ్యక్షులు అబూబకర్ సిద్ధిక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులందరూ తప్పక హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పల్లవోలులో అధ్వాన్నంగా ఉన్న కెసి ఉప కాలువ

అధ్వానంగా పంట కాలువలు

ప్రజాశక్తి-చాపాడు

మండల పరిధిలోని ఖాదర్ పల్లి, పల్లవోలు, చాపాడు గ్రామాలలో ఉన్న కేసీ కెనాల్ కాలువలో గృహ అవసరాలకు వినియోగించిన డ్రైనేజీ నీరు అనుసంధానం చేయడం వలన కాలువ పూర్తిగా వ్యర్థ పదార్థాలతో నిండిపోయింది. కెసి నీరు కాలువలో ప్రవహించే అవకాశం లేదు. ప్రస్తుతం కెసి కాలువకు మార్చిలో నీరు నిలిచిపోయిన తరువాత డ్రైనేజీని తొలగించి కాలువలో పూడికతీత పనులు చేపడితే వచ్చే ఏడాదిలోనైనా సాగు నీరు ప్రవహించే అవకాశం ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. కెసి కాలువ లైనింగ్ ఏర్పాటుచేసిన కాలువ పూర్తిగా గ్రామం మధ్యలో ఉండడంతో ప్రజలు ఇష్టానుసారంగా డ్రైనేజ్ అనుసంధానం చేశారు. దీనితో పూడికతీత పనులకు ఉపాధి కూలీలు వచ్చేందుకు అయిష్టత చూపుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పూడికతీత పనులు కూడా కా చేపట్ట లేదు. పంచాయతీ సిబ్బంది గృహ అవసరాలకు వినియోగించిన నీటిని కాలువలోకి రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నీరు కాలువలోకి రాకుండా చూసి అనంతరం పూడికతీత చేపడితే పంట కాలువ ఉపయోగంలోకి వస్తుంది. లేదంటే ఈ పంట కాలువ పూర్తిగా డ్రైనేజీ కాలువగా రూపాంతరం చెందుతుంది.

గొంతెండుతోంది..!

- గుక్కెడు నీటి కోసం ప్రజల ఇక్కట్లు

ప్రజాశక్తి-దువ్వూరు

మండల కేంద్రమైన దువ్వూరు ప్రజల గొంతెండుతోంది. గుక్కెడు నీళ్లు ఇవ్వండి.. మహాప్రభో అని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. గత నెల రోజుల నుంచి రోజురోజుకు తాగునీటితో సమస్యలు గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత పది సంవత్సరాల నుంచి వేసవికాలం వచ్చిందంటే, నీటి సమస్య తప్పదు. వ్యవసాయానికి వాడే బోరు ద్వారా దాతల సహాయంతో ప్రజలు నీటికోసం ఇబ్బందులు పడకుండా, గ్రామ పంచాయతీకి అను సంధానం చేసి నీటి కొరత లేకుండా ఇస్తున్నారు. వేసవికాలం కావడంతో గ్రామ పంచాయతీకి నీటి సమస్య ఏర్పడితే ఆ బోరు ద్వారా నీటి సమస్య తీరుస్తారు తప్పా ఆధికారులు, పాలకులు, ఇంతవరకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేయలేదు. దువ్వూరు పట్టణంలో ప్రజలకు వేసవి కాలం వచ్చిందంటే తాగునీటి సమస్య పూర్తిగా ఉందని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. గ్రామంలో నీటి సమస్య తీర్చేందుకు అధికారులు నీళ్ల ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నా ఆ నీరు ఎటు పోతుందో తెలియని అయోమయం స్థితిలో ఉన్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందులో ఈ సంవత్సరం పూర్తిగా వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు చాలా చోట్ల అడుగంటిపోయాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా రెండు, మూడు, చోట్ల కొత్త బోర్లు వేసి ప్రజలకు శాశ్వత నీటి పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు పాలకులు, నాయకులు, ఏ విధమైన అడుగులు వేస్తారో, వేచి చూడాల్సిందే.

ట్యాంకర్‌తో నీటిని సరఫరా చేస్తున్న సిబ్బంది

ఆర్‌టిసితో బేజారు

- కాలం చెల్లిన బస్సులతో ఇక్కట్లు
- మెయింటెనెన్స్ పట్టని అధికారులు
- పోరుమామిళ్ల రూట్‌లో నడిపే బస్సులు మరీ అధ్వానం
- విసుగు చెందుతున్న ప్రయాణికులు

ప్రజాశక్తి-బి.కోడూరు

ఆర్‌టిసి తీరుతో ప్రజలు బేజారు పడుతున్నారు. సమయానికి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు విసుగు చెందుతున్నారు. పైగా కాలం చెల్లిన బస్సులు నడుపుతుండడంతో ఎక్కడ పడితే ఆగిపోతున్నాయి. వాటి మెయింటెనెన్స్ కూడా పట్టించుకోని స్థితిలో ఉన్నారు ఆర్‌టిసి అధికారులు. వారి తీరును చూసి ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. బద్వేల్ తాలుకాలో బద్వేల్ నుంచి పోరుమామిళ్ల జాతీయ రహదారి మీదుగా బస్సుల రాకపోకలు సాగిస్తున్నాయి. బద్వేల్‌కు సగం ఆర్థిక ఆదాయం ఆర్‌టిసి ద్వారానే లభిస్తుంది. సంస్థకు అంత ఆదాయం వస్తున్నా కాలం చెల్లిన బస్సులను నడుపుతుండడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి. కోడూరు మండలాల ప్రజలు రోజూ ఏ చిన్న అవసరం మొచ్చినా బద్వేల్ పట్టణానికి వెళ్లి వస్తారు. ఇంత రద్దీ ఉన్న రూట్‌లలో ఆర్‌టిసి బస్సుల నిర్వహణ చూస్తే డిపో ఉన్నతాధికారుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుంది. కాలం చెల్లిన బస్సులు, పైగా సమయ పాలన పాటించకపోవడంతో నిత్యం ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఎప్పుడో 15 ఏళ్ల కిందట నాటి కాలం చెల్లిన పాత బస్సులను పోరుమామిళ్ల రూట్‌మీదుగా నడుతున్నారు. బద్వేల్-కడప, మైదుకూరు-బద్వేల్, నెల్లూరు-బద్వేల్ రూట్లలో తిరిగే బస్సులకు, బద్వేల్-పోరుమామిళ్ల రూట్‌లో తిరిగే బస్సులకు చాలా వ్యత్యాసం ఉంది. పోరుమామిళ్ల రూట్‌లో తిరిగే బస్సులు కండిషన్ లేనివి ఉండడం, మధ్యలో ఆగిపోతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతుండడంతోపాటు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బస్సుల్లో సీట్లు చాలా అధ్వానంగా ఉంటున్నాయి. కనీసం కూర్చునేందుకు కూడా వీలులేని పరిస్థితిలో ఉన్నాయి. ఇంత ఘోరంగా బస్సులు నడుపుతుంటే తాము ఎలా ప్రయాణం చేయాలని పలువురు డ్రైవర్లు, కండక్టర్లను ప్రశ్నించిన సందర్భాలున్నాయి. అయినా అధికారులకు కొత్త బస్సులు నడుతామనే ఆలోచన రాకపోవడం విచారకరం. ఇప్పటికైనా ఆర్‌టిసి ఉన్నతాధికారులు స్పందించి పోరుమామిళ్ల రూట్‌లో కొత్తబస్సులు వేయడంతోపాటు, సమయపాలన పాటించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

పోరుమామిళ్ల రూట్‌లో నడుపుతున్న కాలం చెల్లిన బస్సు

తీరు మార్చుకోని ద్విచక్ర వాహనదారులు

- చర్యలు చేపట్టిన పోలీసులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలో ట్రాఫిక్ నిర్మూలనలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు పలుమార్లు అవగాహన కల్పించినా వారు పద్ధతి మార్చుకోవడం లేదు. ఆదివారం ద్విచక్ర వాహనాలను బస్టాండ్ రోడ్డుపై పార్కింగ్ చేసి ఉండగా సదరు వాహనదారులకు జరిమానా విధించి,ద్విచక్ర వాహనాలను సిఐ సూర్యనారాయణ పోలీస్ స్టేషనుకు తరలించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బి.కొత్తకోట పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని,అదేరీతిలో జనాభా సైతం పెరుగుతోందని అన్నారు. మండలంలోని ప్రజలు బి.కొత్తకోటకు తమ పనులు నిమిత్తం రాకపోకలు సాగిస్తుం టారని, దీంతో పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పెరుగుతోందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు నిబంధ నలకు విరుద్ధంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపుతున్నారని తెలిపారు. ఇప్పటికే ట్రాఫిక్ సమస్యపై వాహనదారులు, దుకాణదారులకు అవగాహన కల్పించామని తెలిపారు.నగర పంచాయతీ వారు కేటాయించిన స్థలంలోనే ద్విచక్ర వాహనాలు నిలుపుకోవాలని సూచించినట్లు తెలిపారు. తమ ఆదేశాలను ద్విచక్ర వాహనదారులు పట్టించు కోకపో వడంతో జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఇప్పటికైనా వాహనదారులు నిబంధనలు పాటించి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు జరిమానా విధిస్తున్న పోలీసులు

అభివృద్ధి కోసం 'పుట్టా'ను ఆదరించాలి

ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి నాయకులు పుట్టా వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి వెళ్లి మైదుకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలమేనిఫెస్టోని ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని అన్నారు. ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్ల నిండిన మహిళలకు నెలకు రూ.1500లు అందిస్తారని చెప్పారు. నిరుద్యోగులకు అండగా ఉండి నెలకురూ.3వేలు నిరుద్యోగ భృతి, వృద్ధులకు నెలకు రూ.4వేలు పింఛన్‌ను అందిస్తామని చెప్పారు. ప్రచార కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, జయరామి రెడ్డి, సుబ్బరామిరెడ్డి, రమణారెడ్డి, గురివిరెడ్డి, ప్రసాదు, సురేష్, కువైట్ శ్రీను, రమణయ్య, సంజీవ, గుర్రప్ప పాల్గొన్నారు.

ప్రచారంలో శ్రీనివాసరాజు

కూటమి ప్రచారంలో 'యల్లటూరు'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి, జనసేన, బిజెపి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థుల విజయం కోసం రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు ఆదివారం ప్రచారం నిర్వహించారు. పట్టణ oలోని కొలిమివీధిలో రాజంపేట పార్లమె oటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని, రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అసెంబ్లీకి సైకిల్ గుర్తుకు, పార్లమెంట్‌కు కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ, బిజెపి, తెలుగుదేశం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భర్త హత్య కేసులో భార్య అరెస్టు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని చౌట గుంటపల్లిలో రెడ్డమ్మ తన భర్త వెంకటరమణ గొంతుకు చీర చుట్టి హత్య చేసిన ఘటనలో నిందితురాలిని అరెస్టు చేసినట్లు సిఐ సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈనెల 18న హత్యకేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆదివారం కాలముడు క్రాస్ వద్ద రెడ్డమ్మను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం మదనపల్లి కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

సిఎఎ, ఎన్ఆర్సితో ముస్లింలకు ఓటు హక్కు దూరం

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మదనపల్లె : మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి మదనపల్లి

బిజెపి కన్నా ప్రమాదకరమైన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి అని, సిఎఎ, ఎన్ఆర్సి అమలతో ముస్లింలకు ఓటు హక్కు దూరం అవుతుందని రాష్ట్ర భూగర్భజనుల జలవరుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మిషన్ కాంపౌండ్‌లో ఎన్నికల ప్రచార బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీ-నీవా కాలువ పూర్తి చేసి కుప్పానికి నీరు అందించారని, ఇద్దరు ముఖ్యమంత్రులు ఉండి ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. చంద్రబాబు, కిరణ్ కుమార్‌రెడ్డి ఇద్దరు ఇద్దరే అని కిరణ్ కుమార్‌రెడ్డికి డిపాజిట్లు కూడా ప్రజలు ఇవ్వరన్నారు. సమావేశంలో ఎంపీ మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, ఎపిఎండిసి చైర్‌పర్సన్ షమీం అస్లాం, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పాల్గొన్నారు. **రామసముద్రం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారదర్శక పాలన అందించిన నాయకులు జగన్మోహన్‌రెడ్డి ఒక్కరే అని మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు ముఖ్యమంత్రి పేద, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు వందకి వంద శాతం అమలు చేశారన్నారు. ఏడాది లోపు రామసముద్రం మండలానికి హంద్రీ-నీవా నీటిని తీసుకొచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిది తనదని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి కుసుమ కుమారి, వైస్ ఎంపిపిలు రమణారెడ్డి, గంగాధర్ నాయుడు, సింగల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి పాల్గొన్నారు. **నిమ్మనపల్లె :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని పెద్దిరెడ్డి అన్నారు. నిమ్మనపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తామన్నారు. నిమ్మనపల్లె ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మదనపల్లె- నిమ్మనపల్లె డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రభుత్వం అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మదనపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి, ఎంపిపి నరసింహులు, మండల కన్వీనర్ సదాశివరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆర్ఐ రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ జయప్రకాశ్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి కొమ్మెపల్లి శ్రీనివాసుల రెడ్డి, సర్పంచులు మహాదేవ రెడ్డి, ఉషారాణి, ఆర్.వరలక్ష్మి, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై నాటకం వేస్తున్న పోలీసులు

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

- కడప రూరల్ సిఐ నాగరాజు

ప్రజాశక్తి-పెండ్లిమర్రి

రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కడప రూరల్ సిఐ నాగరాజు సూచించారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగన్నపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి 'పోలీస్ కళా జాగృతి బృందం'తో 'కనువిప్పు' నాటకాన్ని ప్రదర్శించారు. ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల రోజు పటిష్టబందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవచ్చున్నారు. నాటకం, పాటల రూపంలో సందేశాన్ని ఇచ్చారు. పార్టీల పేరు చెప్పి పంతాలు, పట్టింపులకు పోరాదన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL., JUNIOR CIVIL JUDGE :: KADAPA
O.S. NO. 1042 / 2023

Andhra Pragathi Grameena Bank,
Represented by its Branch Manager,
Kadapa Police Line Branch, Kadapa.
.....Plaintiff

Vs

1) Rajaboina Riharika Raj, D/o.R. Rajesh Prasad, Hindu, aged about 32 years, Kirana Business, residing at D.No.2/276, Maruthi Nagar, Kadapa city.
2) Veeradasari Thejaswini Vidhulatha, W/o.V. Muramutla Bharath Raj, Hindu, aged about 35 years, Business, residing at D.No.2/276, Maruthi Nagar, Kadapa city. Now residing at D.No. 53/ 18-9, 3rd floor, Opp: Sivalayam Street, Nabikota, Kadapa city. .....Defendants.

NOTICE TO DEFENDANTS

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendants to appear on 25-04-2024 at 10.30 A.M in the above Court, failure to appear by you the matter will be decided exparte.

// BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- B. SYAM SUNDER
Advocate for Plaintiff,
KADAPA.

మహారాజశ్రీ గౌరవనీయులైన 3 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, కడప
O.S. No. 819 / 2021

Canara Bank (erstwhile Syndicate Bank),
Represented by its Branch Manager
Erstwhile SME Branch, Now merged into NGO Colony Branch, Kadapa. ....వాది

V/s

Kedri Maheswari. W/o Kedri Venkata Ramana, age 34 Years, Residing at Door No.2/150-67-1, Tharakarama Nagar, Kadapa City & District.
....ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా, పై దావా మీ హాజరు కొరకు 23-04-2024వ తేదిన ఉదయం గం.10.30 ని. లకి పై తెలిపిన కోర్ట్ నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

By order of the Court.
కె.వెంకట సుబ్బయ్య., బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు న్యాయవాది,సెల్ : 9704890225.

చంద్రబాబు నుంచి బి.ఫారాలు అందుకున్న అభ్యర్థులు

బి.ఫారం అందుకుంటున్న వైఎస్ఆర్ జిల్లా అభ్యర్థులు

బి.ఫారం అందుకుంటున్న అన్నమయ్య జిల్లా అభ్యర్థులు

ప్రజాశక్తి - మైదుకూరు/కడప అర్బన్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆదివారం కడప జిల్లా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల నామినేషన్‌కు సంబంధించిన టిడిపి బి.పారాలు అందుకున్నారు. బి.ఫారాలు అందుకున్న వారిలో మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, పులివెందుల నియోజకవర్గ అభ్యర్థి బి.టెక్ రవి, ప్రొద్దుటూరు నియోజకవర్గ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి ఉన్నారు.

రాయచోటి : ఆదివారం విజయవాడ సెంట్రల్ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజంపేట పార్లమెంటరీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులకు బి.ఫారాలను అందజేశారు. మదనపల్లి అభ్యర్థి షాజహాన్‌బాషా, రాజంపేట అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం, పీలేరు అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, రాయచోటి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పుంగనూరు అభ్యర్థి చల్లా రామ చంద్రారెడ్డి బి.ఫారం అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లాలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రైతులను నిరాశ పరిచిన వేరుశనగ పంట

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

రబీలో సాగుచేసిన వేరుశనగ పంట రైతులను నిరాశ పరిచింది అని చెప్పవచ్చు. ఎందుకంటే ఈ ఏడాది తెగుళ్ల ఎక్కువ రావడంతో దిగుబడి బాగా తగ్గింది. వేరుశనగ పంటకు పెట్టుబడి అధికంగా ఉండడంతో ఈ పంటను సాగు చేయడానికి విముఖత చూపుతున్నారు. వేరుశగన పంట సాగు దశ నుంచి విడతల వారీగా ఎకరా కు సుమారు రూ.35 వేల

రైతు సాగుచేసిన వేరుశనగ పంట

తెగుళ్లతో తగ్గిన దిగుబడులు

నుంచి రూ.37 వేల వరకు పెట్టుబడి వస్తుంది. దుక్కులు దున్నడానికి రూ.2,600, అడుగుపిండికి రూ.2,500, క్వింటాల్ వేరుశెనగ విత్తనాలు రూ.10,500, విత్తనాలు శుద్ధి చేయడానికి రూ.1,200, గులికలకు రూ.400, రెండు సార్లు మందు కొట్టడానికి రూ.5 వేలు, కలుపు రెండు సార్లకు రూ.5 వేలు, చేను తీయడానికి, మిషన్‌కు, ఇతర ఖర్చులు కలిపి తడిసి మోపెడు అవుతోంది. సాధార ణ దిగుబడి వస్తే అన్నీ పోను రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు లాభం వస్తుంది. ముఖ్యంగా ఈ పంట పశువులకు మేత కోసం చాలామంది రైతులు సాగు చేస్తారు. కానీ ఈ ఏడాది తెగులు ఎక్కువగా ఉండటం వల్ల దిగుబడితోపాటు పశువుల మేత కూడా తక్కువ రావడంతో రైతన్నలో నిరాశ ఏర్పడింది. గతంలో పంట రాకపోతే బీమా సౌకర్యం ఉండడం వల్ల రైతు తమ వేసిన పంటకు భీమా చెల్లించి వచ్చిన నష్టాలనుంచి బయటపడేవాడు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఇక్రాప్ ద్వారా బీమా నిర్ణయించడంతో రైతుకు పంట బీమా అందే పరిస్థితి లేదని చెప్పవచ్చు.

ప్రమాదాలకు నిలయంగా మారిన మలుపు

ప్రమాదాలకు పిలుపులు ఈ మలుపులు

ప్రజాశక్తి-సింహాద్రిపురం

మండలంలోని సింహాద్రిపురం-వెలిదండ్ల రోడ్డు మార్గంలో మలుపులు ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. సింహాద్రిపురం నుంచి 2.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న నంద్యాలం బావి వద్ద నున్న మలుపులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గత నెలలో బొలెరో వాహనం బోల్తా పడడంతో ఇద్దరూ వ్యక్తులు మృతి చెందారు. అనంతరం జిల్లా ఎల్లనూరు మండలం వెంకటం పల్లి చెందినవారు ఇంటి నిర్మాణం కోసం తాడపత్రి నుంచి ఇటుకలు ట్రాక్టర్లో తీసుకుని వస్తుండగా ఇదే ప్రదేశంలోనే ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో అందులోని కూలీలు బయటపడ్డారు. అదేవిధంగా తరచూ మోటర్ బైకులు ఈ ప్రాంతంలో యాక్సిడెంట్ అవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు గుర్తించి ఈ మలుపు వద్ద రోడ్డు విస్తరణ చేయడంతో పాటు సూచికలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సింహాద్రి పురం -వెల్లిదండ్ల రోడ్డును డబల్ రోడ్డుగా వెయ్యాలని పలుమార్లు అధికారులకు విన్నవించిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదంలో జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పేద ప్రజల సంక్షేమం టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

పేద ప్రజల సంక్షేమం తెదేపా తోనే సాధ్యం అనీ టిడిపి నాయకులు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయ తీరాలకు చేర్చే దిశగా రోజు అంత రెట్టించిన ఉత్సాహంతో ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు దూసుకు పోతున్నారు. పులివెందుల పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో ఆదివారం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి అయిన మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తమ్ముని కుమార్తెలు డాక్టర్ మారెడ్డి సాహితీ రెడ్డి, మారెడ్డి మేఘనా రెడ్డి, తమ్ముని భార్య మారెడ్డి చందనలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో గురించి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బీటెక్ రవి, ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డికు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిందని. 40 ఏళ్ల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ పేద ప్రజల అభ్యున్నతి కొరకు ఎన్నో రకాల పథకాలను అందు బాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపుతధ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్మిక సంఘ అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి,జిల్లా మైనార్టీ అధ్యక్షులు రహంతుల్లా , కాసిం వల్లి, నాగరాజు, ఆకుల ప్రసాద్ మహిళా నాయకురాలు బింగి లక్ష్మీ దేవి, రమీజా, గోగుల లక్ష్మీదేవి, నాదెండ్ల పీరమ్మ, భూషం హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

రారండోయ్.. వేడుకచూద్దాం


విద్యుత్ వెలుగుల్లో ఒంటిమిట్ట రామాలయం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఒంటిమిట్ట విద్యుత్ దీపాలతో, ఆకాశమంత పందిళ్లతో కళకళలాడుతోంది. ఇప్పటికే రాష్ట్ర నలుమూలల నుంచి స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు యాత్రికులు ఒంటిమిట్ట చేరుకున్నారు. కల్యాణశోభను ఒంటిమిట్ట సంతరించుకుంది. రామనామ స్మరణతో ఏకశిలానగరం మారుమ్రోగుతోంది. పోలీసుల బందోబస్తుతో ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు నూతన శోభను సంతరించుకుంది. ఏకశిలానగరిలో సోమవారం రాత్రి నిర్వహించనున్న సీతారాముల కల్యాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. శ్రీకోదండరాముని బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఒంటిమిట్ట కోదండ రామాలయం విద్యుత్ దీపపు ధగధగలతో దేదీప్యమానంగా ముస్తాబైంది. నబూతో నభవిష్యతి అనేరీతిలో విద్యుత్ కాంతుల మధ్య ఆకాశమంత చలువపందిళ్లతో కళకళ లాడుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచి జగదభిరాముని కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు, యాత్రికులు, సేవకులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. జగదభిరాముని ఆలయంలోని దత్తమండపం, ధ్వజస్తంభం, కల్యాణవేదిక విద్యుత్ కాంతులతో కల్యాణశోభను సంతరించుకుంది. టిటిడి అధికారులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో రానుండడంతో నూతనశోభ చోటు చేసుకుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజునాటికి కల్యాణ ఘడియలు సమీపించడంతో పలువురు భక్తులు, పర్యాటకులు, యాత్రికులు, సేవకులు కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు ఎదురు చూస్తున్నారు. ఒంటిమిట్ట గ్రామ శివారులోని కల్యాణ వేదిక, దత్తమండపం, కోదండ రామాలయం విద్యుత్ కాంతులతో శోభాయమానంగా ప్రకాశిస్తోంది. ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అడుగడుగునా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. గతానికి భిన్నంగా భారీఎత్తున ప్రత్యేక బారీకేడ్లను ఏర్పాటు చేశారు. కల్యాణోత్సవాన్ని జయప్రదం చేయడానికి పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లను చేయడం గమనార్హం. సోమవారం రాత్రి చంద్రుని వెన్నెల్లో జరిగే కల్యాణోత్సవానికి పలువురు దాతలు అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. సీతారాముల కల్యాణం అనంతరం టిటిడి యంత్రాంగం లక్షలాది మందికి భోజన సదుపాయాలను ఏర్పాటు చేసింది.

కల్యాణానికి కోటి తలంబ్రాలు సమర్పణ

ఒంటిమిట్టలో సోమవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను ఆదివారం సమర్పించారు. 180 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, అర్చకులు శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు. ఈ తలంబ్రాల కోసం ఆరు నెలల పాటు వరిని ప్రత్యేకంగా పండించి నాలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో 13 ఏళ్లుగా భద్రాద్రి రామునికి, ఏడేళ్లుగా ఒంటిమిట్ట రామునికి కల్యాణోత్సవం అందజేస్తున్నామని శ్రీకళ్యాణ అప్పారావు తెలిపారు.

గరుడ వాహనంపై సీతాపతి

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు ఆదివారం రాత్రి స్వామివారు గరుడ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన వాహన సేవ 9 గంటల వరకు నిర్వహించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం మోహినీ అలంకారంలో శ్రీరాముడు దర్శన మిచ్చారు. ఉదయం 7.30 నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలా హలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరం ^హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5.00 గంటల నుండి 6.00 గంటల వరకు ఊంజలుసేవ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు, సూపరింటెండెంట్లు హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, యాత్రికులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ మళ్లింపు : ఎస్‌పి

కడప అర్బన్ : శ్రీసీతారాముల కల్యాణం నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కడప నగరంలో, ఒంటిమిట్ట రహదారి, రేణిగుంట రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఎస్‌పి సిద్ధార్థ్‌కౌశల్ ఒక ప్రకటన పేర్కొన్నారు. ఈ నెల 22న ఉదయం 6 గంటల నుంచి అమలులో ఉంటుందని తెలిపారు. భక్తుల వాహనాలు మినహా ఎలాంటి ఇతర వాహనాలు అనుమతించరని పేర్కొన్నారు. వాహనాల దారి మళ్లింపు వివరాలు కడప నుంచి తిరుపతి వైపు వెళ్లే వాహనాలు అలంఖాన్‌పల్లి ఇర్కాన్ జంక్షన్ నుంచి ఊటుకూరు సర్కిల్, రాయచోటి మీదుగా తిరుపతి వెళ్లాలని తెలిపారు. తిరుపతి నుంచి కడప వైపు వచ్చే భారీ వాహనాలు, రవాణా వాహనాలు రేణిగుంట నుంచి దారి మళ్లింపు వయా రాయచోటి మీదుగా కడపకు చేరుకోవాలని పేర్కొన్నారు. రాజంపేట వైపు నుంచి వెళ్లే భారీ వాహనాలను రాయచోటి మీదుగా దారి మళ్లించినట్లు తెలిపారు. రాజంపేట వైపు నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలు సాలాబాద్ నుంచి ఇబ్రహీం పేట, మాధవరం మీదుగా దారి మళ్లించి నట్లు పేర్కొన్నారు. రాజంపేట వైపు నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలను సాలాబాద్ సమీపంలో 5 చోట్ల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల్లో క్రమపద్ధతిలో నిలపాలని తెలిపారు. కల్యాణ వేదిక నుంచి కడప మార్గంలో 10 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు

కోటి తలంబ్రాలు సమర్పిస్తున్న మహిళా భక్తులు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జెఇఒ వీరబ్రహ్మం

పుష్పయాగం నిర్వహిస్తున్న వేదపండితులు

వైభవం.. శ్రీపట్టాభిరాముడి పుష్పయాగం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురం శ్రీ పట్టాభిరాముడి సాలకట్ల బ్రహ్మొత్సవాలు ఆదివారం పుష్పయాగంతో ముగిసాయి. స్వామివారికి పుష్పయాగం, మహానైవేద్యం, పుష్పప్రసాద వితరణ కార్యక్రమాలు టిటిడి వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ కన్నులపండువగా సాగింది. వేకువజామున స్వామివారికి సుప్రభాతం, శుద్ధి, పంచాంగ శ్రవణం, తోమాలసేవ, అర్చన, మొదటి గంట, బలి, శాత్తుమొర నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా సాగింది. పుష్పయాగానికి తెచ్చిన 200కిలోల వివిధ రకాల పుష్పాలను తిరుమాఢవీధుల్లో ఊరేగించి, పట్టాభిరామాలయంలో స్వామివారికి పుష్పయాగం, మహానైవేద్యం, పుష్పప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగరాజ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల్లో పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-రాయచోటి

పోలింగ్ అనంతరం ఇవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను ఎస్‌పి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లలో విద్యుత్ సౌకర్యం, సిసిటివి కెమెరాలను అమర్చడంతో పాటు బ్యారికేడింగ్ పటిష్టంగా ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లు కూర్చునేందుకు చుట్టూ బారికేడింగ్, అభ్యర్థులు, ఏజెంట్లు వచ్చి వెళ్లేందుకు ప్రత్యేక దారి, రిసెప్షన్ సెంటర్, తదితర ఏర్పాట్లను ఇసి సూచించిన నిబంధనల మేరకు ప్రణాళిక బద్ధంగా ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.జిల్లా ఎస్పీ కృషా?రావు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల దగ్గర కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ సరళి పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎఎస్‌పి డాక్టర్ రాజ్ కమల్, ఆర్డీవోలు, ఎన్నికల నిర్వహణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అభిషిక్త్‌కిషోర్, కృష్ణారావు

కాంగ్రెస్ అభ్యర్థి నజీర్‌కు బి.ఫారం

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు నియోజకవర్గానికి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా షేక్‌పూల మహమ్మద్ నజీర్ సోమవారం నామినేషన్ వేయనున్నారు. ఇందుకు సంబంధించిన బి-ఫారాన్ని పిసిసి ఛీఫ్ షర్మిల నుంచి అందుకున్నారు. వివేకానందరెడ్డి కుమార్తె సునీతతో కలిసి నామినేషన్ వేస్తానని ఆయన తెలిపారు. మైనార్టీ వర్గానికి చెందిన తనను కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.



రాయి దెబ్బకే హత్యాయత్నం కేసా? : సునీత

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై పిల్లవాడు రాయి విసిరితే హత్యాయత్నం కేసు నమోదు చేయడం ఏంటని డాక్టర్ నర్రెడ్డి సునీత ప్రశ్నించారు. ఆదివారం వేంపల్లెలోని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల బస్సు యాత్రలో జగన్‌పై డబ్బులు ఇవ్వలేదనే కారణంతో పిల్లవాడు రాయిని విసిరాడన్నారు. రాయి విసరాడనే నేపంతో పిల్లవాడుపై పోలీసులు హత్యాయత్నం కింద నాన్ బెయి లబుల్ కేసును పెట్టి జైలుకు పంపంచారని చెప్పారు. పులివెందుల నియోజకవర్గంలోని మురారి చింతల గ్రామంలో వృద్ధ దంపతులపై వైసిపి నాయకులు దాడి చేస్తే అలాంటి వారిపై మాత్రం బెయిలబుల్ కేసు పెట్టడం ఎంత వరకు న్యాయమో చెప్పాలని ప్రశ్నించారు. బెయిలబుల్ కేసు పెట్టడం వల్ల వృద్ధ దంపతులపై దాడి చేసిన వ్యక్తులు దర్జాగా బయట తిరుగుతున్నట్లు చెప్పారు. మురారిచింతల దాడి విషయం తాను బయటికి తేవడంతో అవినాష్‌రెడ్డికి, వైసిపికి భయం పట్టుకుం దన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎవరూ దాడులు చేయవద్దని కార్యకర్తలకు వైసిపి ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు. అన్యాయం జరు గుతుందని గొంతు అరిచి చెప్పుతుండడంతో వైసిపి భయంతో వణుకుతున్నట్లు చెప్పారు. సమావేశంలో ధ్రువకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.